క్లుప్తంగా

24న ఎమ్మెల్యే పర్యటన

చింతూరు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చింతూరు మండలంలో 24న పర్యటించనున్నట్టు పార్టీ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఇందులో భాగంగా ఆ రోజు ఉదయం 10 గంటలకు ఏడుగురాళ్లపల్లిలో, తుమ్మలలో- 11గంటలకు , కుమ్మూరులో-11.45లకు , ఏజీ కొడేరులో- 12.30లకు, కల్లేరులో- 2 గంటలకు సచివాలయ భవనాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం కల్లేరు సచివాలయ పరిధిలోని కుయిగూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే పర్యటన

కొయ్యూరు: ఐటీడీఏ పీవో అభిషేక్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గురువారం కొయ్యూరులో పర్యటించనున్నట్టు వాటర్ షెడ్ పీవో శంకర్ బుధవారం తెలిపారు. వాటర్‌షెడ్ పథకంలో భాగంగా రైతులకు 90శాతం సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు, టార్పాలిన్లు, స్ప్రేయర్లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఎంపీపీ రమేష్‌ను కార్యక్రమానికి ఆహ్వానించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.

అన్నవరంలో రేపు 'గడప గడపకు'

చింతపల్లిరూరల్: మండలంలో అన్నవరం సచివాలయ పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఆశాజ్యోతి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరు కానున్నారని, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు రావాలని కోరారు.

జీసీసీ మేనేజర్‌గా ప్రసాద్



చింతపల్లి: చింతపల్లి మండల జీసీసీ మెనేజర్‌గా కె.ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నర్సీపట్నం జీసీసీ పెట్రోల్ బంక్ మెనేజర్‌గా పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు సకాలంలో నిత్యావసర సరకులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు



మాట్లాడుతున్న ఎంపీడీవో రమేష్

ముంచంగిపుట్టు: మండలంలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి మండల ప్రజలంతా సహకారించాలని ఎంపీడీవో ఆర్‌వీఎస్.రమేష్ అన్నారు.ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి మండలంలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామన్నారు. మండల కేంద్రంలో నాసిరకం శీతల పానీయాలు విక్రయిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి గోపి, సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన

హుకుంపేట: తీగలవలస పంచాయతీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ నిర్వహించిన జగభాగీదారి కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పాంగి బేసు, ఎంపీటీసీ సభ్యుడు కొర్ర నాగ రాజు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చి న్నారులకు అందిస్తున్న ప్రీ ప్రైమరీ విద్యను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

కొయ్యూరు: ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేయించాలని రెండో ఏపీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ వీఆర్‌పీలు, క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆదేశించారు. ఆయన బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఉపయోగపడే పనులను చేయించాలని సూచించారు.

పశు బీమాతో ధీమా

- మూగజీవాలకు బీమా
- ఆనందంలో పాడిరైతులు, పెంపకందారులు

దుంబ్రిగుడ: పాడి రైతులు, మూగజీవాల పెంపకందారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పశు నష్ట పరిహారం పథకం అమలు చేస్తోంది. దీంతో రైతులు, పెంపకందారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గొర్రెలు, మేకలు, పాడి పశువులు మృత్యువాత పడితే యాజమానులు ఆర్థికంగా నష్టపోయేవారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇన్సూరెన్స్ చేసుకున్నా పరిహారం ప్రశ్నార్థకంగ ఉండేది. దీంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలా మంది పూర్తిగా నష్టపోయేవారు. ఈ పరిస్థితుల నుంచి పాడి రైతులు, మూగజీవాల పెంపకందారులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ పశునష్ట పరిహారం పథకాన్ని అల్లోకి తీసుకొచ్చారు. తెల్లరేషన్‌కార్డుదారులు, ఎస్సీ, ఎస్టీ రైతుల లబ్ధిదారులు తమ వాటా కింద 20 శాతం, తెల్లరేషన్ కార్డు లేనివారు 50 శాతం ప్రీమియం చెల్లిస్తే ఈ పథకానికి అర్హత పొందవచ్చు.

బీమా వివరాలు

బీమా మొత్తం	లబ్ధిదారుడి వాటా బీపీఎల్/ఎస్సీ/ఎస్టీ	ఏపీఎల్	వ్యవధి
ఆవు,గెదెలకు:			
రూ.30వేలు	రూ.384	రూ.960	3సం..
రూ.15వేలు	రూ.192	రూ.480	3సం.
మేక, గొర్రెలకు:			
రూ.6వేలు	రూ.36	రూ.90	ఏడాది
రూ.6వేలు	రూ.54	రూ.135	2సం..
రూ.6వేలు	రూ.75	రూ.187.5	3సం..

పథకం ప్రయోజనం

రెండు నుంచి పదేళ్ల వయస్సు కలిగి పశువులకు వర్తిస్తుంది. దేశ వాళీ , సంకర జాతి ఆడ పశువులకు రూ.30 వేల వరకు, నాటు జాతికి చెందిన ఆడ, మగ పశువులకు రూ.15వేల వరకు, గొర్రె, మేకలు, పందులకు రూ.6వేల చొప్పున ప్రభుత్వం రాయితీతో బీమా సౌకర్యం కల్పిస్తుంది. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే పశువులు, గేదేలకు మూడేళ్ల పాటు మేకలు, గొర్రెలకు ఒకటి నుంచి మూడేళ్లపాటు ఈ బీమా పథకం వర్తిస్తుంది. మృతి చెందిన 21 రోజులకే



ఆవుకు ట్యాగ్ వేస్తున్న పశుసంవర్థక సిబ్బంది

వాటి పెంపకందారులు యాజమానుల బ్యాంక్ ఖాతాలో పరిహారం నగదు జమ అవుతుంది. పాడిరైతులు తమ సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, పశుసంవర్ధక ఆస్పత్రుల్లో వారి మూగజీవాల వివరాలతో ప్రీమియం సొమ్మును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఆ రైతుకు అతని జీవాలకు బీమా సదుపాయం వర్తిస్తుంది.

అవగాహన కల్పిస్తున్నాం

వైస్సార్ పశుబీమా పథకంపై గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. జీవాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి ప్రభుత్వం నిర్ణయించిన బీమా పరిహారం పొందలంటే ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలి. మృతి చెందిన వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియజేయాలి.

– గౌతమ్, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి, దుంబ్రిగుడ

విత్తనాలు పంపిణీ



అడ్డతీగలలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాఘువ, జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు

అడ్డతీగల: మండల పరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు చేతుల మీదుగా రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల సహాయ వ్యవసాయ సంచాలకులు కె.సావిత్రి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు వరి విత్తనాలు అందజేస్తున్నామన్నారు. మండల వ్యవసాయాధికారి సువర్ణకుమారి మాట్లాడుతూ అడ్డతీగల మండలానికి 1150 క్వింటాళ్లు వరి విత్తనాలు కేటాయించినట్టు చెప్పారు. ఎంపీడీవో కె.బాపన్నదొర, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కారు రాంబాబు, తహసీల్దార్ తాతారావు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజవొమ్మంగిలో విత్తనాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రైతులకు 90 శాతం సబ్సిడీపై వరి విత్తనాలను ఎంపీపీ వెంకటలక్ష్మి పంపిణీ చేశారు. ఏవో రమేష్‌నాయుడు మాట్లాడుతూ మండలానికి 1200 క్వింటాళ్ల ఎంటీయూ-1064, 1121, నెల్లూరి సన్నాలు తదితర వరి విత్తనాలు వచ్చాయని, వాటిని ఆయా ఆర్బీకేల ద్వారా రైతులకు పంపిణీకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ బొడ్డు వెంకటరమణ, జిల్లా సభ్యుడు అప్పారావు, సర్పంచ్‌లు మురళీకృష్ణ, చంద్రుడు, గణలక్ష్మి, సత్యవతి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, కో-ఆప్షన్ మెంబర్ కామేష్, నాయకులు మసలయ్య, కుశరాజు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

గంగవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీఎంఈజీపీ పథకంపై లబ్ధిదారులకు బుధవారం అవగాహన కల్పించారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం మాట్లాడూత నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం పీఎంఈజీపీ ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధి పొందాలన్నారు. ఏపీఎం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

టీబీపై అవగాహన అవసరం



రోగులతో మాట్లాడుతున్న వైద్యాధికారి అనూషా

హుకుంపేట: మండలంలోని ఉప్ప పీహెచ్‌సీ పరిధిలోని సంతారి, పాతకోట గ్రామాల్లో ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అనూష 150 మందికి టీబీ స్క్రీనింగ్, సర్వే బుధవారం నిర్వహించారు. టీబీ నిర్ధారణ, లక్షణాలు, నిర్మూలనపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ అగతంబిడి కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

అసంపూర్తి పనులపై ధ్వజం



సమావేశంలో సమస్యలపై చర్చిస్తున్న అధికారులు, చిత్రంలో ఎంపీపీ రాఘవ

అడ్డతీగల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. నీటి సరఫరా జరగక స్థానికులు నిలదీస్తున్నారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు పలుమార్లు ఈ విషయాన్ని తెలియజేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. ఆ పరిస్థితి నివారణకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, పులిగోగులపాడులో శిథిలవస్థకు చేరిన ఎంపీపీ పాఠశాలలో స్థానంలో కొత్త భవనం నిర్మించాలని సర్పంచ్ దుర్గా ప్రసాద్ కోరారు. ఉద్యాన మొక్కల పెంపకంపై రైతులను భాగస్వాములను చేయాలని ఎంపీడీవో బాపన్నదొర కోరారు. లోటట్జేజీ సమస్య పరిష్కరించాలని పలువురు కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు, తహసీల్దార్ తాతారావు, వైస్ ఎంపీపీలు కరణం సత్యనారాయణ, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు



కామేశ్వరరావును సన్మానిస్తున్న సర్పంచ్ సుభాష్‌చంద్ర తదితరులు

ముంచంగిపుట్టు: కించాయిపుట్టు పంచాయతీ దారపల్లిలోని ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న రెయ్యల కామేశ్వరరావును సర్పంచ్ సుభాష్‌చంద్ర, హెచ్‌ఎం దాసుపడాల్,ఉపాధ్యాయుడు హరిచంద్ర, గ్రామస్తులు, విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి గ్రామాల్లో సర్వే



అవగాహన ర్యాలీ

గంగవరం: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా ఈ నెల 26 నుంచి వచ్చే నెల 16 వరకు గ్రామాల్లో సర్వే చేపడుతున్నట్టు పీహెచ్‌సీ వైద్యులు భావన, కెవిన్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద కుష్టుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, ఇతరత్రాల లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు మందులు వినియోగిస్తే వ్యాధి నయమవుతుందన్నారు.

సంత ఆశీలు వసూలుకు వేలం రేపు

ముంచంగిపుట్టు: ముంచంగిపుట్టు వారపు సంత ఆశీల వసూళ్లకు శుక్రవారం వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఆర్.వి.ఎస్.రమేష్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆశీలవసూలు వేలంపాటలో పాల్గునే వారు రూ.5వేలు డిపాజిట్ చేయాలని, సాల్వేషన్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు వేలంపాట కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఆసక్తి గల వారు పాల్గొవాలని సూచించారు. వేలంపాటలో వచ్చిన సోమ్మును మండలంలోని పారిశుద్యం మెరుగుకు వినియోగించనున్నట్టు ఎంపీడీవో రమేష్ తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ బొంజుబాబు, ఎంపీపీ వరహాలమ్మ

పెదబయలు: మండలంలోని సీతగుంట గ్రామ సచివాలయం పరిధిలోని పెదబయలు గ్రామంలో సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, ఎంపీపీ వరహాలమ్మ బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర చొరవతో 120 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరైనట్టు చెప్పారు. దీంతో పాటు స్థానిక కేజీబీవీ పాఠశాల వద్ద రూ.4.10 లక్షలతో రోడ్డు మంజూరైందన్నారు. సర్పంచ్ పలాసి మాధవరావు, ఎంపీటీసీలు కె.బొంజుబాబు, అప్పారావు, నేతలు సింహాచలం రాజారావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి నిర్ణయాలతో అభివృద్ధి



తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లిరూరల్: మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన లచ్చపాత్రుడిని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమష్టి నిర్ణయాలతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

అనంతగిరి: మండలంలోని జీనబాడు పంచాయతీ రైవాడ డ్యాం ఆనుకుని ఉన్న వలసలగరువు గ్రామంలోని గిరిజనులు తాగునీటి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో తాగునీటి బోర్లు పాడయ్యాయని చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

జగనన్న సురక్షతో ప్రజా సమస్యల పరిష్కారం



జి.మాడుగులలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు



హుకుంపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు

జి.మాడుగుల: మండలంలోని సొలభం-2 గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై బుధవారం సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లకు ఎంపీడీవో చంద్రశేఖరరావు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన సర్టిఫికేట్లు, సంక్షేమ పథకాలు, సమస్యలు ఉంటే వాటిని త్వరితగతని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు ప్రతీ ఇంటికి సమస్యలను అడిగి తెలుసుకుంటారని తెలిపారు. ప్రజలకు సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని వడ్డిగూడెం సచివాలయంలో బుధవారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ఈ కార్యక్రమం అమలు చేయనున్నట్టు తెలిపారు. ఇంటింటా సర్వే చేపట్టి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేయనున్న జగనన్న సురక్ష కార్యక్రామన్ని విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బాలు హాజరై పలు సూచనలిచ్చారు. వైస్ ఎంపీపీ ముత్యాల భవాని, సర్పంచ్ సోడె నరసమ్మ, సచివాలయ కన్వీనర్లు ముత్యా ల గౌతమ్, చీమల కాంతారావు, కన్నారావు, ముత్యాల శ్రీధర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని శోభకోట సచివాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపీపీ కూడా రాజుబాబు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి సచివాలయ సిబ్బందితో పాటు వలంటీర్లు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సూచించారు. సర్పంచ్‌లు బేసు, సీదరి సాంబ, సమిడ వెంకటపూర్ణిమ, ఎంపీటీసీ సభ్యుడు కొర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



చింతపల్లి పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తదితరులు

దుంబ్రిగుడ: ప్రపంచ యోగా దినోత్సవాన్ని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. యోగా ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయడం దినచర్యలో ఓ భాగంగా అలవర్చుకోవాలన్నారు. యోగాతో ఒత్తిడి దూరమవుతుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, విద్యార్థులు తప్పనిసరిగా యోగసనాలు వేయాలని సూచించారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. దుంబ్రిగులోని కిల్లోగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పీడీ బాలి విద్యార్థులచే యోగసనాలు వేయించారు.



కిల్లోగుడలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

కొయ్యూరు: మండల కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐ స్వామినాయుడు, మంప, కొయ్యూరు ఎస్ఐలు లోకేషకుమార్, రాజారావు, విద్యార్థులు, స్థానికులు యోగాసనాలు వేశారు.

చింతపల్లిరూరల్: బాలికల పాఠశాలలో సర్పంచ్ పుష్పలత విద్యార్థులచే యోగసనాలు వేయించారు. కృష్ణాపురంలో ఏపీడీ ఎల్.రామారావు ఆధ్వర్యంలో ఉపాధి వేతనదారులతో యోగా వేయించారు. కొండలరావు, ఏపీవో కొండబాబు పాల్గొన్నారు.

రంపచోడవరం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య, పంచాయతీ కార్యదర్శి ఎం.రమేష్ పాల్గొన్నారు.



చింతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

చింతూరు: స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు హారతి, వెంకట్రావు, అప్పనమ్మ, శకుంతల, శైలజ, నాగమోహన్, శ్రీదేవి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



రంపచోడవరంలో యోగాసనాలు వేస్తున్న పంచాయతీ కార్యాలయ సిబ్బంది



కొయ్యూరులో యోగా చేస్తున్న సీఐ.ఎస్ఐలు

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం



విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేస్తున్న జెడ్పీటీసీ వీర్రాజు తదితరులు



విద్యార్థినికి జగనన్న ఆణిముత్యాలు అవార్డు అందజేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి తదితరులు



మర్రిగూడెంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ గుజ్జా విజయ

అడ్డతీగల: మండలంలోని గొంటువానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో పదవ తరగతిలో టాపర్లగా నిలిచిన విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన నగదు బహుమతి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని అమలుచేస్తోందన్నారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులు విశ్వేశ్వరికి రూ.3వేలు, బంగారు మెడల్, లోవకుమారికి రూ.2వేలు, సిల్వర్ మెడల్, కొప్పన యొహోశివకు వెయ్యి రూపాయలు, బ్రాంచ్ మెడల్ అందజేశారు. ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహంగా జెడ్పీటీసీ వీర్రాజు తన సొంతంగా ఒక్కొక్కరికి రూ.1 వెయ్యి చొప్పున నగదు బహుమతిని పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ బాలసుబ్రహ్మణ్యం, సర్పంచ్ పల్లాల ఏగులమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ బగ్గు సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు చక్రరావు, రాజుబాబు, లోవరాజు, లచ్చాబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, బహుమతులు, ప్రశంసాపత్రాన్ని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఎంఈవో తాతబ్బాయిదొర మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో 30 మందికి జగనన్న ఆణిముత్యాలు అవార్డులు అందజేశామన్నారు. మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, ఎంపీడీవో యాదగిరీశ్వరరెడ్డి, హెచ్‌ఎం సూరారెడ్డి, నాయకులు మురళీకృష్ణ, వీరబాబు, కామేష్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల-2 పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు సన్యాసమ్మ, లావణ్య, ప్రసన్నలకు జగనన్న ఆణిముత్యాలు అవార్డు కింద నగదు, ప్రశంసాపత్రాలను హెచ్‌ఎం మంగమ్మ అందజేశారు.

కూనవరం: కూనవరం, మర్రిగూడెం ఉన్నత పాఠశాలల్లో బుధవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పోసిన జాహ్నవి, జల్లారపు ప్రణవి, రాచమల్ల అదస్సా, బత్తుల శ్రావ్య, అరవా సౌమ్యశ్రీ, కర్నాటి శ్రీలక్ష్మిలకు నగదు, మెమెంటోలను జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ తదితరులు అందజేశారు. ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, పీఎంసీ చైర్మన్లు శ్రీనివాసరావు, మరియమ్మ, హెచ్‌ఎంలు చిచ్చడి అప్పారావు, ఎస్.వెంకటావు, ఎండోమెంట్ చైర్మన్ చిలకం హరనాథ్, సచివాలయ కన్వీనర్ చిలకం లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మృతికి సంతాపం



మార్కండేయులు(ఫైల్)

హుకుంపేట: గుత్తుం పంచాయతీ చీకటిపుట్టులో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొర్ర మార్కండేయులు అనారోగ్యంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు చేసి విజయాలు సాధించినట్టు సహచరులు తెలిపారు. మార్కండేయులు మృతికి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, నాయకులు సంతాపం తెలిపారు.